# కామారెడ్డిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభం





కామారెడ్డి సెప్టెంబర్ 15 జనవాహిణి :- ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ, వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూ, తెలంగాణ రాష్ట్రం ప్రతియేటా పదివేల మంది వైద్యులను తయారుచేసే స్థాయికి చేరుకుని భారత దేశ వైద్య రంగ చరిత్రలోనే విప్లవాన్నిసృష్టిస్తూ దేశానికే దిక్సూచిగా. తెలంగాణ వైద్య, ఆరోగ్యం నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు అన్నారు. శుక్రవారం వర్చువల్ పద్ధతి ద్వారా ప్రగతి భవన్ నుండి ముఖ్యమంత్రి కామారెడ్డి, కరీంనగర్ ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం...జిల్లాల్లో ఒకేసారి 9 మెడికల్ కళాశాలలు ప్రారంభించారు.ఏ సందర్భంగా మాట్లాడుతూ ఒకే సారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోవడం.. సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ఘట్టమని అన్నారు.ఎన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నా ఈ కార్యక్రమం చాలా ఆత్మసంతృప్తి నిచ్చిందని అన్నారు. పరిపాలన చేతకాదు అని ఎగతాళి చేసిన పరిస్థితుల నుండి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటు నేడు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. గతంలో ఐదు మెడికల్ కాలేజీలు ఉంటే. నేడు 26కు చేరాయని, వచ్చే విద్యా సంవత్సరానికి మరో 8 కాలేజీలు ప్రారంభించుకోబోతున్నామన్నారు. 2014లో 2850 మెడికల్ సీట్లు ఉంటే నేడు 8515 సీట్లకు పెరిగాయని కేసీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న వైద్య కళాశాలలో 85 శాతం సీట్లు తెలంగాణ బిడ్డలకె అని అన్నారు.రాబోయే రోజులలో ప్రతి సంవత్సరం ప్రయివేటు, ప్రభుత్వ వైద్య కళాశాలల ద్వారా 10 వేల మంది డాక్టర్లను ఉత్పత్తి చేయబోతున్నామని, ఇది దేశంలో 43 శాతమని అన్నారు. మనిషి రోగ నిరోధక శక్తి కలిగి ఆరోగ్యంగా ఉండాలంటే.. తెల్ల రక్త కణాలు ఏ విధంగా పని చేస్తాయో తెలంగాణ ఉత్పత్తి చేయబోయే తెల్ల కోట్ డాక్టర్లు రాష్ట్రానికే కాదు.దేశ ఆరోగ్య వ్యవస్థను కూడా కాపాడుతారని కేసీఆర్ అన్నారు.ఎక్కడైతే వైద్యారోగ్య వ్యవస్థ పటిష్టంగా ఉంటుందో.. అక్కడ తక్కువ మరణాలు, నష్టాలు సంభవిస్తాయని,ఆ స్ఫూర్తితో మెడికల్ కాలేజీలతో పాటు అద్భుతమైన ఆస్పత్రులను కూడా తీసుకువస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.రాష్ట్రం ఏర్పడే నాటికి 17 వేల పడకలు ఉంటే.. ఇప్పుడు 34 వేల పడకలకు చేరుకున్నామని, మరో 6 హాస్పిటల్స్ నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వరంగల్‌లో అద్భుతమైన సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని హైదరాబాద్‌కు నలువైపులా టిమ్స్ నిర్మిస్తున్నామన్నారు.ఆస్పత్రుల్లో పడకల సంఖ్య 50 వేలకు చేరుకోబోతోందని ఈ సందర్భంగా వైద్యారోగ్య శాఖను అభినందిస్తున్నాను అని కేసీఆర్ అన్నారు.కరోనా టైంలో ఆక్సిజన్ కొరతతో పడ్డ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నేడు ఆక్సిజన్ ప్లాంట్లు నెలకొల్పడం ద్వారా 500 టన్నుల ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసుకుంటున్నామని అన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోనేందుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ 50 వేల పడకలను ఆక్సిజన్ బెడ్స్‌గా తీర్చిదిద్దుకుంటున్నామని వివరించారు. పారా మెడికల్ సిబ్బందికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందని మెడికల్ కాలేజీలకు అనుబంధంగా.. ప్రతి జిల్లాలో నర్సింగ్ కాలేజీలు, పారా మెడికల్ కోర్సులు పెట్టుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో...వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సిఎం కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్ ఏ ఎం రిజ్వీ, వైద్య విద్య సంచాలకులు రమేశ్ రెడ్డి, కాళోజీ హెల్త్ యూనివర్శిటీ వీ.సీ కరుణాకర్ రెడ్డి, టిఎస్ ఎం ఐ డీసీ ఎం.డీ, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి గుమ్మడి కాయ కొట్టి కామారెడ్డి వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీకి ప్రవేశించారు. వారి వెంట ప్రభుత్వ విప్ గంప గోవెర్దన్,

జిల్లా పరిషద్ చైర్ పర్సన్ దఫేదారి శోభ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, శాసనసభ్యులు హనుమంతు షిండే, జాజాల సురేందర్, మునిసిపల్ చైర్ పర్సన్ జాహ్నవి, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్, వైద్య కళాశాల ప్రధానాచార్యులు వెంకటేశ్వర్ తదితరులు పాల్గొని దృశ్యమాధ్యం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చే వైద్య కళాశాలల ప్రారంభోత్సవం, ప్రసంగానికి తిలకించారు.అనంతరం వైద్యకళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థిని,విద్యార్థుల జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వఘాతం పలుకుతూ ఇక్కడ విద్య నభ్యసించుటకు చక్కటి వాతావరణం కల్పించామని అన్నారు. కామారెడ్డి జిల్లా శాంతికి, మతసామరస్యానికి ప్రతీక అని ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. వైద్య రంగంలో చాలా అవకాశాలుంటాయని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## నే ...వస్తున్నా..!

- బహుజనుల్లో కొత్త జోష్
- నేడు వికారాబాద్ తాండూర్ మర్పల్లి మోమిన్
- పేట మండలాల్లో ఆర్ఎస్ పర్యటన




వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 15 జనవాహిని ప్రతినిధి :- తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున బీఎస్పీ జోష్ పెంచింది అందులో భాగంగానే వికారాబాద్ జిల్లాలో బీఎస్పీ రాష్ట్ర నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శనివారం పర్యటించనున్నారు ఆర్ఎస్ ఉద్యోగం వదిలిన తర్వాత బీఎస్పీ పగ్గాలు చేపట్టిన తర్వాత రాజకీయంగా మొదటిసారిగా వికారాబాద్ జిల్లాలో సుడిగాలి పర్యటన చేయనున్నారు దీంతో బహుజనుల్లో జోష్ పెరిగింది మొదటిసారిగా బీఎస్పీ వికారాబాద్ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేయనుంది అసెంబ్లీ ఎన్నికల బరిలో దింపడానికి అభ్యర్థులను ఇప్పటికీ జాబితా తయారు చేసింది.అధికారికంగా ప్రకటించవలసి ఉంది అందులో భాగంగానే బీఎస్పీ పార్టీకి ప్రజల ఆదరణ ఏ మేరకు ఉందో ఒక అంచనాకు రావడానికి రాష్ట్ర నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జిల్లాలో పర్యటిస్తున్నారు వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు తలారి రాజు క్రాంతి కుమార్ తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రశేఖర్ ముదిరాజ్ వికారాబాద్ తాండూర్ మర్పల్లి మండలాల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహిరంగ సభలు విజయవంతం చేయడానికి ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు జన సమీకరణ కోసం గ్రామీణ ప్రాంతాల్లో చాటింపు చేయించారు అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు బీఎస్పీ గుర్తింపు బొమ్మ పెట్టుకుని ఎన్నికల ప్రచారం లో భాగంగా వారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సభకు తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు సమావేశానికి జాతీయ బీఎస్పీ ఇంచార్జ్ రాంజీ గౌతమ్ రావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

# నూతన నియమ నిభంధనలకు శ్రీకారం చుట్టిన కామారెడ్డి ఎస్పీ..శ్రీనివాస్ రెడ్డి

- కలెక్టర్ అనుమతి పత్రాలు ఉన్నవాళ్లే
- జర్నలిస్టులంటు వీడియో విడుదల
- అనుమతి పత్రాలు ఉన్నవాళ్లు బెదిరింపులకు గురి చేయవచ్చా?
- వారు చేస్తే సంసారమా? వీరు చేస్తే వ్యభిచారమా?
- జర్నలిస్టులపై కేసులు పెట్టడానికి అత్యుత్సాహం చూపిస్తున్న జిల్లా పోలీసులు
- నాణానికి ఒక వైపే మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ బి.శ్రీనివాస్ రెడ్డి
- కేంద్ర చట్టాలపై అవగాహన లేకుండా మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ
- 'నకిలీ విలేఖరు" పదానికి నిర్వచనం చెప్పాలని
- జర్నలిస్టుల డిమాండ్
- ప్రశ్నించిన వారిపై కేసులా ?

నకిలీ విలేఖర్ అంటే ఎవరు..?




కామారెడ్డి సెప్టెంబర్ 15 జనవాహిణి :- "నకిలీ" విలేఖరులు అనే పదం వాడడానికి వీలు లేదు. ఎందుకంటే విలేకరులు అనేది వస్తువు కాదు. నకిలీ అంటే ఒక పేరును గాని, ఒక కంపెనీని కానీ, ఒక బ్రాండ్ కానీ, తనది కానప్పుడు ఆ పేరుతో యాజమాన్యం అనుమతి లేకుండా చలామణి అయితే అది నకిలీగా గుర్తించబడుతుంది. భారత రాజ్యాంగంలో అందరికీ భావ ప్రకటన, వ్యక్తిగత స్వేచ్ఛ, కల్పించబడింది. కేంద్ర ప్రభుత్వం (ఆర్ఎన్ఐ)రిజిస్టర్ ఆఫ్ న్యూస్ పేపర్ ఫర్ ఇండియా అనుమతి పొందిన రాష్ట్రలలోని పత్రికలన్నీ, ఆ పత్రికల్లో పని చేస్తున్న విలేఖరులు అందరూ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన వారే.

### అక్రిడిటేషన్ కార్డ్ ఎందుకు?

గతంలో నక్సలైట్ మరియు తీవ్ర వాదుల ప్రాబల్యం ఎక్కువగా ఉన్నందున మంత్రుల, ముఖ్యమంత్రుల కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలెక్టర్ అనుమతి పొందిన కార్డు ఉన్నట్లయితే ప్రభుత్వ కార్యక్రమాల్లోని వార్తల సేకరణ కొరకు అనుమతిని ఇచ్చేవారు. దానికోసమే ప్రత్యేకంగా "అక్రిడిటేషన్ "కార్డ్ రూపాంతరం చెందింది. దీనినే కొంతమంది తన స్వలాభం కోసం అక్రిడిటేషన్ కార్డు ఉండాలని అధికారులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారు. ఇప్పటివరకు ఆక్రిడిటేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే జర్నలిస్టులని, విలేఖరులు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి జీవోలను జారీ చేయలేదు. ఇది కూడా తెలియని కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఏది పడితే అది మాట్లాడడం కొందరి వ్యక్తుల చేతిలో కీలు బొమ్మగా మారడం. కామారెడ్డి జర్నలిస్టులో అభద్రత భావాన్ని రేకెత్తించేలా ఉంది.కామారెడ్డి జిల్లాలో గత కొంతకాలంగా పిడిఎస్ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం) పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో సంబంధిత అధికారులు గానీ పోలీసులు గాని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వార్త పత్రికల్లో కథనాలు రాసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదు, అక్రమ రవాణాల నివారణకు కృషి చేస్తున్న విలేకరులపై కొందరు పోలీసులు కేసులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అక్రమ రవాణా జరుగుతుందని కొందరరు జర్నలిస్టులు స్థానికంగా ఉన్న డీఎస్పీ, సిఐ, ఎస్సైలకు ముందే సమాచారం అందించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా సమాచారం అందించిన జర్నలిస్టులపై కేసులు నమోదు చేశారు.కొందరు పోలీసులు చట్టాలపై అవగాహన లేకుండా జర్నలిస్టులు ముందే సమాచారం ఇస్తే వార్త రాయాలిగాని సమాచారం మాకెందుకు ఇచ్చారంటూ ఎదురు ప్రశ్నలు వేస్తూ బెదిరింపులకు గురి చేస్తు కేసులు నమోదు చేస్తున్నారు.

### అక్రమ పిడిఎస్ రవాణాపై డిఎస్ఓ చర్యలు ఎక్కడ...

కామారెడ్డి జిల్లా పౌరసరాపారాల శాఖ అధికారులు పీడీఎస్ బిఎం అక్రమ రవాణాపై ఇప్పటివరకు కేసులు ఎన్ని నమోదు చేశారు తెలపడం లేదు, బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని అధికారులకు తెలిపినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అనేది బహిరంగ రహస్యం, బియ్యం అక్రమ రవాణా పై పలుమార్లు వార్తా కథనాలు రాసినప్పటికీ అలాంటి వార్తలు సాధారణంగా వస్తూ ఉంటాయని కొట్టి పారేయడం జిల్లా పౌరసరపారాల శాఖ అధికారుల పనితీరుకు నిదర్శనం.

### - రైసు మిల్లులపై తనిఖీలు శూన్యం..

జిల్లాలో 120 కి పైగా "రా "రైస్ మిల్లులు ఉన్నాయి. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు రైస్ మిల్లుల యజమాన్యాలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నాయి. రైస్ మిల్లులో వడ్లు మిల్లింగ్ చేయకుండా రేషన్ డీలర్లతో కుమ్మక్కై పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ అక్రమ రవాణాలో భాగమవుతున్న రేషన్ డీలర్ల

పై చర్యలు శూన్యం. అక్రమ రవాణాపై ఇప్పటివరకు స్థానిక జిల్లా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోక ఉద్దేశపూర్వకంగా జర్నలిస్టులపై కేసులు పెడుతున్నారు.

- రైస్ మిల్లుల యజమాన్యానికి పోలీసులు అమ్ముడుపోయారా?జిల్లా పోలీసులు, జిల్లా ఎస్పీ నాణనికి ఒక వైపే ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. జర్నలిస్టుల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే డయల్ 100 కు కాల్ చేయమని చెప్పిన జిల్లా ఎస్పీ, పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా జరిగినప్పుడు డయల్ 100 కు కాల్ చేయమని చెప్పలేకపోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. రైస్ మిల్లర్ల యాజమాన్యాలకు జిల్లా ఎస్పీ కొమ్ముకాస్తున్నాడా అనే అనుమానాలను సైతం మేధావి వర్గంఆలోచన చేస్తోంది.

### కోసమెరుపు..

నేరం జరుగుతుందని సమాచారం ఇచ్చిన వారిపై కేసులు పెడుతున్న పోలీసులు. సమాచారం ఇవ్వడమే నేరమని భావిస్తున్న జిల్లా ప్రజలు, జర్నలిస్టులు. ఇకనైనా జిల్లా పోలీసులు తన పంతాన్ని మార్చుకొని అక్రమ రవాణాను అరికట్టేందుకు కృషి చేయాలని మేధావి వర్గం ఆశాభావం వ్యక్తం చేస్తున్నరు.